క్లుప్తంగా

బీపీ మండల్ ఆశయాలను సాధిద్దాం



బీపీ మండల్ చిత్రపటం ముందు నివాళి అర్పిస్తున్న బీసీ జేఏసీ నేతలు

కర్నూలు(అర్బన్): ఓబీసీలకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లోను, పబ్లిక్ సెక్టార్ సంస్థల్లోను 27 శాతం రిజర్వేషన్లు కల్పించాలని సిఫారసు చేసిన మహోన్నత వ్యక్తి బిందేశ్వరి ప్రసాద్ మండల్ (బీపీ మండల్) అని బీసీ జేఏసీ నేతలు అన్నారు. గురువారం బీపీ మండల్ 41వ వర్ధంతి సందర్భంగా స్థానిక బీసీ భవన్‌లో బీసీ నేతలు బీపీ మండల్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవపూజ ధనుంజయ ఆచారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుభాష్ చంద్ర బోస్, యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అయ్యన్న యాదవ్, బీసీ నాయకులు శేషఫణి, నాగరాజు యాదవ్, శ్రీరాములు యాదవ్, జయరాముడు, తిక్కన, శేఖర్, రఘు తదితరులు పాల్గొన్నారు.

నేడు విషు మహోత్సవ పూజలు

కర్నూలు కల్చరల్: భాస్కర్ నగర్ అయ్యప్ప స్వామి దేవాలయంలో శుక్రవారం శ్రీఅయ్యప్ప స్వామి విషు మహోత్సవ పూజలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు రమేష్ గురుస్వామి, మధుసూదనరెడ్డి గురుస్వామి తెలిపారు. ఉదయం 6.30 గంటలకు పంచామృతాభిషేకం, సాయంత్రం 6 గంటలకు భజన, పూలంకి సేవ, పడిపూజ, అల్పాహార ప్రసాద వితరణ ఉంటాయన్నారు. శేషు యాదవ్ బ్రదర్స్‌చే ప్రత్యేక భజన ఉంటుందని తెలిపారు.

- ఓల్డ్‌సిటీలోని లలితా పీఠంలో అయ్యప్ప స్వామి విషు మహోత్సవ పూజలు నిర్వహిస్తున్నట్లు లలితా పీఠం పీఠాధిపతి మేడా సుబ్రహ్మణ్యం స్వామి తెలిపారు. సాయంత్రం 5 గంటలకు పడి పూజ, పూలంకి సేవ, భజన, అల్పాహార ప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. హరినారాయణ గురుస్వామి, జయశేఖర్ గురుస్వామిల బృందంచే ప్రత్యేక భజన ఉంటుందని తెలిపారు. అయ్యప్ప స్వామి భక్తులు అందరూ పూజల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

నేడు రక్తదాన శిబిరం

కర్నూలు కల్చరల్: విజ్ఞాన సేవా సమితి, జి.పుల్లారెడ్డి డెంటల్ కళాశాల, హాస్పిటల్ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం ఉదయం 10 గంటలకు పుల్లారెడ్డి డెంటల్ కళాశాలలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వీఎస్ఎస్ సభ్యులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు రక్తదాన శిబిరంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

1 నుంచి 'ప్రాంత శౌర్య ప్రశిక్షణ వర్గ'

కర్నూలు కల్చరల్: బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో మే 1 నుంచి 7వ తేదీ వరకు నెల్లూరులో 'బజరంగ్ దల్ ప్రాంత శౌర్య ప్రశిక్షణ వర్గ కార్యక్రమం జరుగుతుందని ప్రాంత సంయోజక్ టి.ప్రతాప్‌రెడ్డి తెలిపారు. బజరంగ్ దళ్ కార్యకర్తలు అధిక సంఖ్యలో ప్రశిక్షణవర్గకు తరలి రావాలని కోరారు. బజరంగ్ దళ్ ప్రాంత టోలి సభ్యులు, విభాగ్ సంయోజక్‌లు, శిక్షకులు, జిల్లా సంయోజకులు, నగర సంయోజకులు ఈ నెల 25వ తేదీలోగా కార్యక్రమంలో పాల్గొనే వారి జాబితాను అందజేయాలని విజ్ఞప్తి చేశారు.

వేసవిలో రక్తదానం అవసరం

కర్నూలు(హాస్పిటల్): వేసవి సెలవుల దృష్ట్యా బ్లడ్‌బ్యాంకుల్లో రక్తనిల్వలు ఖాళీ అవుతుంటాయని, ఈ మేరకు యువతీయువకులు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ కె.జి. గోవిందరెడ్డి అన్నారు. శ్రీరామ్ గ్రూప్ కంపెనీ 50వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కర్నూలు శ్రీరామ్ ఫైనాన్స్ రీజనల్ ఆఫీస్‌లో రీజనల్ బిజినెస్ హెడ్ టి. ప్రసాద్ సౌజన్యంతో గురువారం రక్తదానం శిబిరం ఏర్పాటు చేశా రు. శిబిరంలో దాదాపు వంద మందికి పైగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కె.జి.గోవిందరెడ్డి మాట్లాడుతూ ఈ వేసవి కాలంలో రక్తదానం చాలా అవసరమన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు రావాలని సూచించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సభ్యులు శ్రీనివాసులు, యూసుఫ్, శ్రీనాథ్‌రెడ్డి, రాజశేఖర్‌సాయి, రామగోపాల్, రామారావు, కృష్ణ కిశోర్, వీరేష్ పాల్గొన్నారు.

సాక్షి సినిమాలు

ఎస్‌వీసీ కాంప్లెక్స్ : శాకుంతలం, దసరా, బలగం , రుద్రుడు, రావణాసుర
వి మెగా ఆనంద్ సినీ కాంప్లెక్స్ : శాకుంతలం , రుద్రుడు, మీటర్ , దసరా
వెంకటేష్ సినీ కాంప్లెక్స్: రుద్రుడు, శాకుంతలం , సర్
ఐనాక్స్ : ది పోప్స్ ఎక్సార్సిస్ట్, ది సూపర్ మారియో బ్రదర్స్ , జాన్ విక్ చాప్టర్-4, రావణాసుర
భరత్ కాంప్లెక్స్ : పోప్, బలగం, మీటర్
శ్రీరామ : మీటర్
రాజ్ : రావణాసుర
విజయ: మీటర్

జగనన్నది పేదల మేలు కోరే ప్రభుత్వం

- ఎవరి సిఫార్సు లేకుండా అర్హుల ఖాతాలోకి రూ.2 లక్షల కోట్లు జమ
- 'జగనన్నే మా భవిష్యత్తు'లో వైఎస్సార్ సీపీ రీజినల్ కో ఆర్డినేటర్ అమర్నాథ్‌రెడ్డి
- ఇచ్చిన హామీలు నెరవేర్చిన ప్రభుత్వం మాది
- ప్రతిపక్షాల అబద్ధాలను ప్రజలు నమ్మరు: జిల్లా అధ్యక్షుడు రామయ్య



జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమంలో రీజనల్ కోఆర్డినేటర్ ఆకెపాటి అమర్నాథ్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు బీవై రామయ్య, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కర్రా హర్షవర్ధన్‌రెడ్డి



లబ్ధిదారుల సెల్‌ఫోన్‌కు స్టిక్కర్‌ను అతికిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్, చిత్రంలో ఆకెపాటి అమర్‌నాథ్‌రెడ్డి, బీవై రామయ్య, కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి



ఇంటికి జగనన్న స్టిక్కర్ అతికిస్తున్న లబ్ధిదారురాలు

కర్నూలు(రాజ్‌విహార్)/కల్లూరు/కర్నూలు (న్యూ టౌన్): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిది పేదల మేలు కోరే ప్రభుత్వమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రీజినల్ కో ఆర్డినేటర్ ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక 15వ వార్డు బుధవార పేటలో 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమాన్ని పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు, నగర మేయర్ బీవై రామయ్యతో కలిసి నిర్వహించారు. అదేవిధంగా 38వ వార్డు మునగాలపాడులో 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమాన్ని వారు కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్, కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, ఏపీఐడీసీ స్టేట్ డైరెక్టర్ పాటిల్ హనుమంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మణిగాంధీ, 40వ వార్డు కార్పొరేటర్ విక్రమ సింహారెడ్డితో కలిసి చేపట్టారు. గత టీడీపీ ప్రభుత్వ పాలన, ప్రస్తుతం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనకు ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలకు వివరిస్తూ గృహాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాల్లో ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి మాట్లాడుతూ పేదలు ఆర్థికంగా ఎదగాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని, ఇందులో భాగంగానే అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చినట్లు వెల్లడించారు. నాడు చంద్రబాబు ప్రభుత్వం పథకాల అమలులో అవినీతి అడ్డగా మారిందన్నారు. జన్మభూమి కమిటీల సిఫార్సుల మేరకు ఆ పార్టీకి ఓటు వేసిన వారికే పథకాలు మంజూరు చేశారని ఆరోపించారు. దీంతో గత ఎన్నికల్లో ఆ టీడీపీకి గట్టిగా బుద్ధి చెప్పారని, పేదల కష్టాలను కళ్లారా చూసిన సీఎం జగన్‌ను ప్రజలు ఆశీర్వదించడంతో అందుకు తగ్గట్లుగానే పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. ఏ పథకమైనా అక్కా చెల్లెళ్ల పేరు యజమానురాలిగా ఉండాలని అత్యధికంగా మహిళల పేరునే మంజూరు చేశారని, నేరుగా వారి ఖాతాలోకి రూ.2లక్షల కోట్ల నగదు జమ చేస్తూ వస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో 175 స్థానాల్లో గెలవాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యమని ఆ దిశగా అందరూ కలిసికట్టుగా పని చేయాలని సూచించారు.

సీఎం జగన్ పాలన దేశానికే ఆదర్శం

పార్టీ అధ్యక్షుడు బీవై రామయ్య మాట్లాడుతూ సీఎం జగన్ పారదర్శక పాలన దేశానికే ఆదర్శమన్నారు. ఇచ్చిన హామీలను 98శాతం అమలు చేసిన ఏకైక ప్రభుత్వం తమదని, గత చంద్రబాబు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయలేక మేనిఫెస్టోను వెబ్‌సైట్ నుంచి తొలిగించిన ఘనత మూటగట్టుకుందన్నారు. తమ సంక్షేమ ప్రభుత్వంపై టీడీపీ నేతలు ఎల్లో మీడియాతో కలిసి అసత్య ప్రచారం చేస్తున్నాయని, వీటిని ప్రజలు నమ్మరనే విషయాన్ని గుర్తు చేశారు. ప్రతిపక్షాల అబద్ధాలను తిప్పికొడతామన్నారు. సీఎం జగన్ అధికారంలోకి వచ్చాక చేసిన మేలును ప్రజలకు వివరిస్తున్నట్లు చెప్పారు. సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులతో కలిసి ఈ నెల 20వ తేదీ వరకు ఇంటింటికి వెళ్లి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు కర్ర హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ తెచ్చిన పింఛన్లు, అమ్మఒడి, జగనన్న గోరుముద్ద, ఆరోగ్య శ్రీ, పేదలకు ఇళ్లు, ఆసరా, చేయూత పథకాలతో ఎంతో మేలు జరిగిందన్నారు. సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు వీటిపై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ప్రజలు సలహాలు, సూచనలను ఆయన స్వయంగా నమోదు చేసుకున్నారు.

ప్రతి మహిళను లక్షాధికారిని చేయాలన్నదే లక్ష్యం : ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్

కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ మాట్లాడుతూ ప్రతి మహిళను లక్షాధికారిని చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను అములు చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగానే పథకాల నగదును నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమ చేస్తుండటపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోందన్నారు. జగనన్న పారదర్శక పాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని చెప్పారు. కోడుమూరు అంటే వైఎస్సార్ అడ్డా అని, 2024 ఎన్నికల్లో పార్టీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుంటామని ప్రజలే స్వచ్ఛందంగా చెప్పడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాబోయే 2024 ఎన్నికల్లో అంతటా వైఎస్సార్‌సీపీ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ నాయకులు మాజీ మేయర్ బంగి అనంతయ్య, కేదార్‌నాథ్, వెంకటేశ్వరమ్మ, నాగమణి, సుగుణ, దినకర్, శంకర్, 38వ వార్డులో గృహసారథులు పక్కీరన్న, మహేష్‌గౌడు, ఎల్లాగౌడు, వీరేష్, మాధవ గౌడు, సుంకన్న తదితరులు పాల్గొన్నారు. అనంతరం జగనన్నే మా భవిష్యత్ స్టిక్కర్‌ను ఇళ్లకు, ప్రజల సెల్‌ఫోన్లకు వారి అనుమతితో అతికించి, ప్రభుత్వాన్ని బలపర్చేలా పార్టీ నంబర్ 8296082960 కు మిస్డ్ కాల్ ఇప్పించారు.

పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు

కల్లూరు: సంక్షేమ పథకాలతో ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పేదల జీవితాల్లో వెలుగులు నింపారని వైఎస్సార్‌సీపీ రీజనల్ కో ఆర్డినేటర్ అమర్‌నాథ్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం కల్లూరు అర్బన్ 35వ వార్డు 89వ వార్డు సచివాలయం పరిధిలోని చింతలముని నగర్‌లో స్థానిక కార్పొరేటర్ మాధురి, ఇన్‌చార్జ్ వీరయ్య ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మేయర్ బీవై రామయ్య, స్థానిక నాయకులు శ్రీనివాసులు యాదవ్, సుభాన్, కాశన్న, శివారెడ్డి, వలి, వెంకటేశ్వర్లు, కన్వీనర్లు, గృహసారథులు కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా అమర్నాథ్‌రెడ్డి, ఎమ్మెల్యే కాటసా ని మాట్లాడుతూ.. అర్హతే ప్రామాణికంగా పథకాలు అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిద్దా రేణుక, కార్పొరేటర్లు శ్రీనివాసులు, అరుణ, డీఎల్ కాంతారెడ్డి, జయరాముడు, డీఏబీ చైర్మన్ మహేశ్వర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు కృష్ణమూర్తి, సుకన్య, గోపాల్‌రెడ్డి, హనుమంతురెడ్డి, శివశంకర్ రెడ్డి, శివ తదితరులు పాల్గొన్నారు. కాగా ఎమ్మెల్యే కాటసాని చింతలమునిగర్‌లో పర్యటిస్తుండగా వెంకటమ్మవ్వను ఆప్యాయంగా పలకరించారు. జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక వలంటీర్ నేరుగా ఇంటి దగ్గరకే వచ్చి పింఛన్ అందిస్తున్నారని తన సంతోషాన్ని ఎమ్మెల్యేతో పంచుకున్నారు. గతంలో పింఛన్ రూ.1000 మాత్రమే వచ్చేదని, ఇప్పుడు రూ. 2750 ఇస్తున్నారయ్యా అని చెప్పారు. ఇంటి స్థలం మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు.



లొద్దిపల్లెలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

ఓర్వకల్లు: మండలంలోని లొద్దిపల్లె గ్రామంలో గురువారం సాయంత్రం రెండో రోజు జగనన్ననే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కాటసానితో పాటు, మార్కెట్ యార్డు చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి విస్తృతంగా పర్యటించారు. ఇంటింటిని సందర్శించి ' మా నమ్మకం నువే జగన్' స్టిక్కర్లను అతికించారు. కార్యక్రమంలో సర్పంచు పుష్పమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు నాగశిరీష, స్థానిక నాయకులు ప్రభాకర్‌రెడ్డి, నాగేంద్రారెడ్డి, రాజేశ్వరరెడ్డి, పుల్లారెడ్డి, గజ్జల వెంకటేశ్వర్లు, వలంటీర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

రీ సర్వే పనులు వేగవంతం చేయండి



వీడియో కన్ఫరెన్స్‌లో పాల్గొన్న జేసీ మౌర్య, మున్సిపల్ కమిషనర్ భార్గవ తేజ, డీఆర్‌వో నాగేశ్వరరావు తదితరులు

కర్నూలు కల్చరల్: రీ సర్వే పనులను వేగవంతం చేసేలా చర్యలు చేపట్టాలని భూపరిపాలన ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. ఆయన గురువారం విజయవాడ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా నుంచి జాయింట్ కలెక్టర్ ఎస్.మౌర్య, డీఆర్‌వో నాగేశ్వర రావు, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ ఎస్.మనోజ్‌రెడ్డి, ల్యాండ్ అండ్ సర్వే సహాయ సంచాలకులు తదితరులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ కంటే ముందుగా జేసీ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జీసీపీ పాయింట్స్, సరిహద్దు రాళ్లకు సంబంధించి సమావేశం నిర్వహించి యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని సర్వే అధికారులను ఆదేశించారు. చెక్‌పాయింట్స్‌ను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.

పెండింగ్ క్లెయిమ్స్, అభ్యంతరాలను పరిష్కరించాలి

పెండింగ్ క్లెయిమ్స్, అభ్యంతరాలను త్వరిత గతిన పరిష్కరించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యదర్శి ముఖేష్‌కుమార్ మీనా ఆదేశించారు. గురువారం విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కర్నూలు కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ ఎస్.మౌర్య, మున్సిపల్ కమిషనర్ భార్గవ తేజ, డీఆర్‌వో నాగేశ్వర రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మల్లికార్జునుడు, అనురాధ, రమ, జిల్లా పరిషత్ సీఈవో నాసరరెడ్డి, డ్వామా పీడీ అమర్నాథ్‌రెడ్డి, ఎన్నికల సూపరింటెండెంట్ మురళీ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్‌కు పోటెత్తుతున్న మిర్చి



కర్నూలు మార్కెట్‌కు వచ్చిన మిర్చి

కర్నూలు(అగ్రికల్చర్): కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డుకు మిర్చి పోటెత్తుతోంది. ఇటీవలి వరకు మార్కెట్‌లో మిర్చి ధరలు ఆశాజనకంగా ఉన్నాయి. ఒక దశలో బ్యాడిగ రకాలకు క్వింటాలుకు గరిష్టంగా రూ.50 వేల వరకు ధర లభించింది. ఒకటి, రెండు లాట్లకు అధిక ధర లభించినపుడు మార్కెట్‌కు సరుకు ఎక్కువగా వచ్చే విధంగా కమీషన్ ఏజెంట్లు ప్రచారం చేసుకుంటారు. దీంతో కొద్ది రోజులుగా మార్కెట్‌కు మిర్చి పోటెత్తుతోంది. అయితే ధరలను తగ్గించడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కర్నూలు మార్కెట్‌కు గురువారం 459 మంది రైతులు 2295 బస్తాల మిర్చి తెచ్చారు. మిర్చిలో నాణ్యత కలిగిన లాట్లు ఉన్నప్పటికి ధరలు అంతంతమాత్రంగానే ఉన్నాయి. కనిష్ట ధర రూ.4099, గరిష్ట ధర రూ.18599 లభించాయి. మోడల్ ధర రూ.14609 నమోదు అయింది. మార్కెట్‌లో డిమాండ్ ఉన్నప్పటికి మార్కెట్ కమిటీ అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్ల వ్యాపారులు సిండికేట్ అయి ధరలను అణచివేస్తున్నట్లు సమాచారం. మిర్చి రైతులు నష్టపోకుండా మార్కెట్ కమిటీ పాలక వర్గం తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతో ఉంది.

లైసెన్స్‌లు రెన్యువల్ చేయకపోతే సమ్మెలోకి వెళ్తాం

- మార్కెట్ కమిటీ సెక్రటరీకి నోటీసు ఇచ్చిన కమీషన్ ఏజెంట్లు

కర్నూలు(అగ్రికల్చర్): తమ లైసెన్స్‌లను రెన్యువల్ చేయకపోతే ఈ నెల 17వ తేదీ నిరవధిక సమ్మెలోకి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నట్లు కర్నూలు వ్యవసాయ మార్కెట్ కమిటీ కమీషన్ ఏజెంట్ల సంఘం నేతలు ప్రకటించారు. ఈ మేరకు గురువారం మార్కెట్ కమిటీ సెక్రటరీ గోవిందును ఆయన చాంబరులో కలసి నోటీసు ఇచ్చారు. లైసెన్స్‌ల రెన్యువల్ కోసం గత నెల 31న కోర్టు ఆర్డర్ కాఫీ, రెన్యువల్‌కు అవసరం డాక్యుమెంట్లు, డీడీ తదితరవన్నీ మార్కెట్ కమిటీ కార్యాలయంలో సమర్పించామన్నారు. 13 రోజుల గడచినప్పటికీ ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావు ఇస్తోందని తెలిపారు. లైసెన్స్‌లను తక్షణం రెన్యువల్ చేయకపోతే రైతులు తెచ్చిన వ్యవసాయ ఉత్పత్తుల క్రయవిక్రయాలు చేపట్టమని ప్రకటించారు. మార్కెట్ కమిటీ సెక్రటరీ గోవిందు స్పందిస్తూ సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు.

డిగ్రీ అకడమిక్ క్యాలెండర్‌లో మార్పు

కర్నూలు సిటీ: రాయలసీమ యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ సెకండ్, ఫోర్త్, సిక్స్ సెమిస్టర్ అకడమిక్ క్యాలెండర్‌లో మార్పు చేశారు. ఈ మేరకు వర్సిటీ వీసీ ఆచార్య అకెపోగు ఆనందరావు రెండు రోజుల క్రితం ఉత్తర్వులు జారీ చేశారు. సెకండ్ సెమిస్టర్‌కు(2022లో అడ్మిషన్స్‌పొందిన వారికి) ఈ నెల 12 నుంచి తరగతులు మొదలు పెట్టారు. వీరికి ఫస్ట్ ఇంటర్నల్ పరీక్షలు వచ్చే నెల 5వ తేదీ, సెకండ్ ఇంటర్నల్ పరీక్షలు జూన్ 6వ తేదీ నిర్వహించనున్నారు. అలాగే జూలై 7వ తేదీన ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించి, 19వ తేదీ నుంచి థీయరీ పరీక్షలు నిర్వహించనున్నారు. థర్డ్ సెమిస్టర్‌కు అగస్టు 16వ తేదీ నుంచి తరగతులు మొదలు పెడతారు. ఈ సెమిస్టర్‌కు ఏప్రిల్ నెలలో 14, మే నెలలో 27 రోజులు, జూన్‌లో 25, జూలైలో 15 రోజులు మొత్తం 81 రోజులు తరగతులు జరుగుతాయి. నాల్గో సెమిస్టర్(2021లో అడ్మిషన్స్ పొందిన వారు)కు సైతం ఈ నెల 12 నుంచి తరగతులు మొదలు పెట్టారు. ఫస్ట్ ఇంటర్నల్ పరీక్షలు వచ్చే నెల 5వ తేదీ, సెకెండ్ ఇంటర్నల్ పరీక్షలు జూన్ 6వ తేదీన నిర్వహించనున్నారు. జూలై 7వ తేదీన ప్రాక్టికల్, 19వ తేదీ నుంచి థియరీ పరీక్షలు నిర్వహించనున్నారు. 5వ సెమిస్టర్‌కు అగస్టు 16వ తేదీ నుంచి తరగతులు మొదలు పెడతారు. ఈ సెమిస్టర్‌లోను 81 రోజులు తరగతులు జరగనున్నాయి. 6వ సెమిస్టర్(2020లో అడ్మిషన్స్ పొందిన వారు)ఈ నెల 12 నుంచి తరగతులు మొదలు పెట్టారు. ఫస్ట్ ఇంటర్నల్ పరీక్షలు వచ్చే నెల 5వ తేదీ, సెకండ్ ఇంటర్నల్ పరీక్షలు జూన్ 6వ తేదీన నిర్వహించనున్నారు. జూలై 7న ప్రాక్టికల్ పరీక్షలు , 19వ తేదీ నుంచి థీయరీ పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ సెమిస్టర్‌కు సైతం 81 రోజులు తరగతులు జరగనున్నాయి.

16న జంప్ రోప్ ఎంపిక పోటీలు

కర్నూలు (టౌన్): ఈనెల 16 వ తేదీ ఆదివారం స్థానిక స్పోర్ట్స్ అథారిటీ ఔట్‌డోర్ స్టేడియంలో జిల్లా స్థాయి జంప్ రోప్ క్రీడాంశంలో ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు జంప్ రోప్ అసోసియేషన్ కార్యదర్శి జోసఫ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిక పోటీల్లో ప్రతిభ కనబరచిన క్రీడాకారులు వచ్చే నెల 2, 3 తేదీలలో ఆళ్లగడ్డ పట్టణంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. వివరాలకు 8790708381 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

కర్నూలు సిటీ: నగర శివారులోని మామిదలపాడులో కేవీఆర్ మహిళా డిగ్రీ కాలేజీ ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరాన్ని గురువారం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా గ్రామ సచివాలయ పరిధిలోని ప్రాంతాల్లో రోడ్డుకిరువైపుల విద్యార్థులు మొక్కలను నాటారు. పచ్చదనం, పరిశభ్రత గురిం స్థానికులకు వివరించారు. కార్యక్రమానికి కాలేజీ ప్రిన్సిపాల్ డా.ఇందిర శాంతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. ప్రోగ్రాం ఆఫీసర్లు జయలక్ష్మీ, డా.లత, రజనికుమార్ పాల్గొన్నారు.

ఇన్‌చార్జ్ బాధ్యతల అప్పగింత

కర్నూలు (టౌన్): సచివాలయాల ఉద్యోగులకు ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించారు. గురువారం నగర పాలక అడిషనల్ కమిషనర్ రామలింగేశ్వర్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. నగరపాలక సంస్థ పరిధిలో సచివాలయం అడ్మిన్ కార్యదర్శిగా ఎం.బాలశంకర్‌రెడ్డి (కుమ్మరివీధి సచివాలయం), బోర గోపి కృష్ణ (బండిమెట్ట), గడ్డం సుంకన్న (కుమ్మరివీధి), షేక్ మహమ్మద్ ఉమర్ (మేదారివీధి), సి.హరి ప్రకాష్ యాదవ్ (పామి రెడ్డి మణీకంఠ)లను కేటాయించారు.

జగన్ వెంటే ప్రజలు

- వెన్నపూస రవీంద్రారెడ్డి

కర్నూలు(రాజ్‌విహార్): రాష్ట్ర ప్రజలంతా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వెంటే ఉన్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పత్తికొండ నియోజకవర్గం పరిశీలకుడు వెన్నపూస రవీంద్రారెడ్డి అన్నారు. గురువారం ఆయన స్థానిక పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యతలో 1,860 ఓట్లతో వైఎస్సార్‌సీపీ ఆధిక్యత సాధించిందని, మెజారిటీ ప్రజలు జగన్‌మోహన్‌రెడ్డి వైపే ఉన్న మాట వాస్తవం కాదా అని నారా లోకేష్‌ను ప్రశ్నించారు. రాబోయే శాసనసభ ఎన్నికల్లో పశ్చిమ రాయలసీమలోని 38 నియోజకవర్గాల్లో తమ పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ ఏదో పెద్ద ఘన విజయం సాధించినట్లుగా వాపును చూసి బలుపుగా భావిస్తోందన్నారు. లోకేష్ పాదయాత్రలో కేవలం రెచ్చగొట్టేలాగా మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతంలో చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని, గతంలో అధికారంలో ఉన్నప్పుడు ఈ ప్రాంతానికి చేసిన మేలు ఏదైనా ఉంటే చెప్పుకునే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. లోకేష్ తన మాట తీరు మార్చుకుని మౌనంగా పాదయాత్ర చేసుకోవాలని హెచ్చరించారు.



జేసీ నారాపురెడ్డి మౌర్యను కలిసిన డ్వామా అధికారులు

కూలీల సంఖ్య పెంచాలి

కర్నూలు(అగ్రికల్చర్): ఈ నెల 17వ తేదీ నాటికి ఉపాధి పనులకు హాజరయ్యే కూలీల సంఖ్యను 1,57,500కు పెంచాలని, ఇందుకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా నీటియాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ అమరనాథరెడ్డి తెలిపారు. గురువారం తన చాంబరు నుంచి జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా ఏపీవోలు, ఏపీడీలతో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ...జిల్లాలో ప్రతి రోజు 1.57 లక్షల మందికి పనులు కల్పించాలనేది లక్ష్యమని, వచ్చే వారం నాటికి ఈ లక్ష్యాన్ని చేరుకునేందుకు ఫీల్డ్ అసిస్టెంటు మొదలు ఏపీడీ వరకు ప్రతి ఒక్కరు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరికి రూ.272 వేతనం లభించే విధంగా చూడాలన్నారు. 2023-24లో రైతులు పండ్లతోటలను అభివృద్ధి చేసుకునే విధంగా ప్రోత్సహించాలని సూచించారు.

జేసీని కలిసిన డ్వామా యంత్రాంగం...

జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్యను తన చాంబరులో గురువారం డ్వామా పీడీ అమరనాథరెడ్డి, అదనపు పీడీ సలీమ్‌బాషా, డ్వామా విజిలెన్స్ అధికారి శిద్దలింగమూర్తి, పరిపాలన అధికారి నాగేశ్వరరావు, ఫైనాన్స్ మేనేజర్ ఆదెయ్య తదితరులు మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. జేసీకి పుష్పగుచ్ఛం సమర్పించారు.

ప్లాస్టిక్ నిషేధాన్ని కఠినంగా అమలు చేయాలి

కోడుమూరు రూరల్: ప్లాస్టిక్‌పై నిషేధాన్ని మరింత కఠినంగా అమలు చేయాలని డీఆర్‌డీఏ వైకేపీ పీడీ వెంకటసుబ్బయ్య సూచించారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ చంద్రశేఖర్, మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచు భాగ్యరత్న, ఈఓ అజయ్‌భాస్కర్, ఏపీఎం పుష్పావతితో పీడీ సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్లాస్టిక్, చెత్త సేకరణ ప్రక్రియ, ప్రాసెసింగ్ చేయడంపై అవగాహన కల్పించాలన్నారు. పట్టణంలో వ్యాపారస్తులు ఎవ్వరైనా ప్లాస్టిక్‌ను వాడితే భారీగా జరిమానాలు విధించాలన్నారు.

'ఫ్యామిలీ డాక్టర్'ను ప్రజలకు చేరువచేయాలి

కోడుమూరు: ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ప్రజలకు చేరువ చేయాలని వైద్య సిబ్బందికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రామగిడ్డయ్య సూచించారు. గురువారం గూడూరు మండలంలోని కె.నాగులాపురంలో జరుగుతున్న ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేసి ప్రజలకందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. అదేవిధంగా హైస్కూల్‌ను, అమడగుంట్ల గ్రామ సచివాలయాన్ని సందర్శించారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
RASMECC దీపాలి మాన్సన్, ఆయుష్మాన్ ఆసుపత్రి ప్రక్కన, వెంకటరమణ కాలని, కర్నూలు - 518004

జప్తు చేయబడిన వాహనాల ఇ-వేలం

మా రుణగ్రహీతలకు చెందిన దిగువ తెలియజేసిన కార్లు **"ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ ఆ విధంగానే స్థితి"** లో ఇ-వేలం కొరకు ఇ-కొటేషన్లు కోరబడుచున్నవి. EMI ల చెల్లింపులో రుణగ్రహీతలు విఫలమైనందున బ్యాంకు అట్టి కార్లను జప్తు చేసుకుంది. మరియు అది **తేది: 25-04-2023 "ఆన్‌లైన్"** ద్వారా వేలం వేయబడును.

రుణగ్రహీత పేరు అకౌంట్ నెం.	కారు వివరణ, రిజిస్ట్రేషన్ నెం./ మోడల్	రిజర్వు ధర బయానా బిడ్ ఇంక్రిమెంట్	వేలం సమయం	వివరాల కోసం సెల్ నెంబరు
శ్రీ సిరిగిరి తబిత నిర్మల A/c No. 37014460426	Hyundai Grand i10 Asta 1.2 AP21 BW 0283	Rs. 3,80,000/- Rs. 38,000/- Rs. 4,000/-	12.00 PM to 1.00 PM	Chief Manager, SBI, RASMECC, Kurnool. 94928 59532
శ్రీ బోయ మాధవ నాయుడు A/c No. 39572167108	TATA Tiago XZA+1.2 RTN BS6 AP 39 FK 4242	Rs. 4,00,000/- Rs. 40,000/- Rs. 4,000/-	1.00 PM to 2.00 PM	Chief Manager, SBI, RASMECC, Kurnool. 94928 59532

ఇ-వేలం నియమ నిబంధనలు: (1) ఇ-వేలం "ఎక్కడ ఉన్నది అక్కడ ఆ విధంగానే" స్థితిలో జరుగుతుంది. మరియు ఆన్‌లైన్ ద్వారా నిర్వహించబడుతుంది. వేలం బ్యాంక్ ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ ద్వారా జరుగుతుంది. వెబ్‌పోర్టల్ ఇతర వివరాలు SBI, RASMECC నందు పొందగలరు. ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్ ఫారం డిక్లరేషన్ మరియు ఆన్‌లైన్ వేలం అమ్మకం యొక్క సాధారణ నియమ నిబంధనలు కలిగిన ఇ-వేలం టెండర్ డాక్యుమెంట్ SBI, RASMECC, KURNOOL వారి వద్ద లభిస్తాయి. (2) అధీకృత అధికారి పరిజ్ఞానం మరియు సమాచారం మేరకు వాహనం పైన తాకట్టు రుణభారాలు లేవు. అయితే కొనుగోలు బిడ్డర్లు బిడ్ దాఖలు చేసే ముందు వేలమునకు ఉంచబడిన వాహనం యొక్క తాకట్టు రుణభారం వాటిపై ఉన్న క్లెయిములు/ హక్కులు/ బకాయిలకు సంబంధించి, తమ స్వంత విచారణ జరుపుకోవలెను. ఇ-వేలం ప్రకటన బ్యాంకు యొక్క ఎటువంటి నిబద్ధతను లేదా ఎటువంటి ప్రాతినిధ్యాన్ని కల్పించదు మరియు కల్పించినట్లు భావించరాదు. వాహనము బ్యాంకుకు తెలిసిన లేదా తెలియని ప్రస్తుత మరియు భవిష్యత్ తాకట్టు రుణభారాలతో మరియు ఆటో పార్కింగ్ యాడ్ బిల్‌తో విక్రయించబడుతుంది. ఏ మూడవ పార్టీ క్లెయిములు/ హక్కులు/ బకాయిలకు ఏ రూపంలోను అధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటార్ బాధ్యత వహించదు. (3) రిజర్వు ధరలో 10% బయానాను 24-04-2023న సా॥ 4.00 గంటలలోగా SBI, RASMECC, KURNOOL పేరున DD (డిమాండ్ డ్రాఫ్ట్) ద్వారా మాత్రమే చెల్లించాలి. వేలం తరువాత అత్యధిక బిడ్డరు మిగిలిన పైకము 2 రోజులలో చెల్లించాలి. లేనిచో అప్పటికే చెల్లించిన బయానా మొత్తం స్వాధీనం చేసుకోబడుతుంది. మరియు వాహనాన్ని తిరిగి వేలం వేసేందుకు బ్యాంకుకు స్వేచ్ఛ కలదు. (4) అమ్మకం బ్యాంకుచే నిర్దేశించిన నియమాలు/ నిబంధనలకు లోబడి ఉంటుంది. మరియు ఎటువంటి కారణాలు తెలుపకుండానే ఏదేని/ అన్ని ఆఫర్లకు అంగీకరించుట లేదా తిరస్కరించుటకు బ్యాంకుకు హక్కు కలదు. (5) గెలుపొందిన బిడ్డరుకు అతని పేరున వాహనం బదిలీకి వీలు కల్పించడానికి అవసరమైన సేల్ సర్టిఫికేట్ ఇవ్వబడుతుంది. FRC/TRANSFER, సొంత ఖర్చులతో చేయించుకోవాలి. (6) ఆర్.కె.ఆటో పార్కింగ్ యార్డ్, రిలయన్స్ మార్ట్ ప్రక్కన, బళ్లారి రోడ్డు, కర్నూలు వద్ద 24-04-2023 సాయంత్రం 04.00 గంటల వరకు వాహనాలు ప్రదర్శించబడతాయి. (7) వేలం కాలవ్యవధి ప్రతి 5 నిమిషాల అపరిమిత పొడగింపుతో ఉంటుంది. (8) పాల్గొనేందుకు అభ్యర్థన/ కెవైసి డాక్యుమెంట్లు/ బయానా చెల్లింపు రుజువు మొదలైన వాటి దాఖలు/ అప్‌లోడింగ్ కోసం తేది, సమయం 24-04-2023 సమయం 4-00 గంటలకు SBI, RASMECC, KURNOOL వారికి ఇవ్వాలి.

తేది: 13.04.2023, ప్రదేశం: కర్నూలు — సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, RASMECC, కర్నూలు